జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం | 26 | జనవరి | 2026 ◆ పేజీలు : 3



## జాతీయ సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రజాజ్యోతి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదిలలో భౌతిక శాస్త్ర శ్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆప్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేది లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి, ఆకాడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, ఎస్.రమేష్. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.




- ధరణి అవకతవకలపై రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్
- విడతల వారీగా భూ సర్వే పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం
- నాంపల్లి అగ్ని ప్రమాదంలో చనిపోయిన బాధితులకు 5 లక్షల రూపాయల పరిహారం
- శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్డ్ సర్వేయర్లకు కలెక్టరేట్ లో ధృవీకరణ పత్రాలను అందజేసిన మంత్రి పొంగులేటి

# భూ రికార్డులపై భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలి...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భూ రికార్డులపై రైతులకు, భూ యజమానులకు భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్డ్ సర్వేయర్లకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు

మిగతా 2 లో...



## ఎత్తిన మువ్వన్నెల జెండా సగర్వంగా ఎగిరింది

**ఖమ్మం వైరా జనవరి 25 ప్రజా జ్యోతి:** దేశభక్తుల త్యాగ ఫలితంగా భారతదేశ్యానికి స్వాతంత్రం సిద్ధించింది. మహనీయుల పోరాట ఫలితంగా రెండు శతాబ్దాల బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలన అంతమైంది. గణతంత్రం వైభవాన్ని చాటిచెప్పింది. ప్రజాస్వామ్య రాజ్యాంగ పీఠిక ఏడున్నర దశాబ్దాలు పూర్తిచేసుకుని ఎనిమిదో దశాబ్దంలోకి చెరువలో ఉంది. ఈ సుదీర్ఘ గణతంత్రంలో ప్రజలకు జరిగిన ప్రయోజనాలను చూస్తే, మెరుగైన సమాజం ఏర్పడ్డది. దేశ వనరులతో పోల్చుకుంటే అభివృద్ధి జరగాల్సినంత జరగలేదనేది నిజం. బడుగు, బలహీన వర్గాలకు విస్తృతమైన ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాల్సిన అవసరం ఉంది.18వ శతాబ్దం మధ్యయుగంలో వ్యాపార నిమిత్తం బతుకు తెరువు కోసం వచ్చిన ఆంగ్లేయులు భారతదేశంలో రాజుల మధ్య ద్వేషాలను గమనించి ఒక్కొక్కటిగా రాజ్యాలను కొల్లగొడుతూ భారతదేశాన్ని అంతిమంగా అస్తగతం చేసుకున్నారు. దేశ ఆక్రమణకు వ్యతిరేకంగా అనేకమంది స్వాతంత్ర యోధులు పోరాడారు. 20వ శతాబ్దం మొదటి దశలో ఉద్యమం మరింత ఊపొందుకొని స్వాతంత్ర దిశగా పయనించింది, గాంధీ నెహ్రూ అహింస మార్గం వైపు ఉద్యమించారు. సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, ఆజాద్ లాంటి యోధులు తిరుగుబాటు ఉద్యమాలు నిర్వహించారు. అనివార్యంగా 1947లో ఆగస్టు 15

మిగతా 2 లో...

## ఉత్తమ బి.ఎల్.ఓ గా పామర్తి నాగేశ్వరి



**సత్తుపల్లి జనవరి25(ప్రజా జ్యోతి)** ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్ గా పామర్తి నాగేశ్వరి రేగళ్ళపాడు అంగన్వాడి టీచర్ గా ఉత్తమ అవార్డు ఎంచుకున్నట్లు సత్తుపల్లి తాసిల్దార్ సత్యనారాయణ ఆమెకు ఆదివారం స్థానిక జేవియర్ డిగ్రీ కళాశాలలో అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా బిఎల్వోలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు పై అవగాహన కల్పించి, ఓటు మన బాధ్యత,మన హక్కు దాని విలువను అందరికీ వివరించడంలో ఆమె ఉత్తమ అవార్డు ఎంచుకుందని, 100% మ్యాపింగ్ పూర్తిచేసి రేగళ్లపాడు గ్రామపంచాయతీని ఆదర్శంగా ఉంచిందని అభినందించారు. అంతేకాకుండా గతంలో కూడా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డు అందుకున్న ఆమెను సేవలపై కొనియాడారు. ఈ విధంగా ఉత్తమ అవార్డు పొందటంపై సిడిపిఓ మెహర్ ఉన్నిస బేగం, సూపర్వైజర్ రజిని, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన బెటాలియన్ పోలీసులు

- బెటాలియన్ బదిలీల సమస్యను పరిష్కరించండి మంత్రి తుమ్మలకు వినతి



**సత్తుపల్లి జనవరి25(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15బెటాలియన్ పోలీసులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన స్వగృహమైన గండుగులపల్లి లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎన్నో సంవత్సరాల నుంచి బదిలీల సమస్య లేదని,మాకు బదిలీ అవకాశాన్ని కల్పించాలని ఆయనకు విన్నవించారు. వారి సమస్యను పరిశీలించిన మంత్రి తుమ్మల ప్రస్తుతం బదిలీల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ఈ సమస్యను ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభించేలా చూస్తానని వారికి భరోసా ఇచ్చారు. మంత్రి స్పందన పట్ల పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎత్తిన మువ్వెన్నల జెండా సగర్వంగా ఎగిరింది



(మొదటి పేజీ తరువాయి...)

స్వతంత్రం వచ్చినప్పటికీ, మూడేళ్ల పాటు దేశానికి రాజ్యాంగం లేదు. ప్రత్యేక రాజ్యాంగం రూపొందించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా నియమించడం జరిగింది. ఆయన నాయకత్వంలో అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మెరుగైన ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని నిర్మించడం జరిగింది. ఈ రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 భారత ప్రభుత్వ ఆమోదించింది. జనవరి 26 ఎంచుకోవటానికి కారణం,1929లో కాంగ్రెస్ పార్టీ లాహోర్లో సంపూర్ణ స్వతంత్రం అనే నినాదం ప్రకటించింది. స్వాతంత్రం తర్వాత ఆ తేదీనే రాజ్యాంగ దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం గణతంత్రం అంటే ప్రజలు పాలించే దేశమని అర్థం. ప్రజలకి హక్కులు తెచ్చి పెట్టిన రోజు ఈ రోజునే రాష్ట్రపతి చేతుల మీదుగా ఎర్రకోట మీద జెండా ఎగరేస్తారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రధాని జెండ ఎగురవేస్తారు, గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్రపతి ప్రజలకు ప్రజ పాలన వచ్చిన దినంగా మువ్వెన్నల జెండా ఎర్రకోట మీద సగర్వంగా ఎగురవేస్తారు.

## ఘనంగా ఓటర్ దినోత్సవ ర్యాలీ




**కారేపల్లి, జనవరి 25 ప్రజాజ్యోతి :** జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో ఆదివారం అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కస్తూర్బా విద్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకొని మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నూతన ఓటర్లతో తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నిజాయితీగా ఓటు వేస్తామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనంతుల రమేష్, ఎస్సై బైరు గోపి, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని దానిని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దుగ్గిరాల జయరాజు, డీటి, పి. కృష్ణయ్య, ఆర్ఐ జగదీశ్ ఎస్ ఓ ఝాన్సీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## మున్యాతండా లో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా




**కారేపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం రావోజీతండా గ్రామ పంచాయతీలో గత రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచింది. శివారు గ్రామమైన మూన్య తండాలో నీటి సరఫరాకు అంతర్గత పైప్ లైన్ లేక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. దీంతో స్పందించిన సర్పంచ్ భూక్య లాలు పంచాయితీ ప్రజల దాహార్తిని తీర్చడానికి రంగం లోకి దిగారు. పంచాయతీ ద్వారా వాటర్ ట్యాంకును తెప్పించి గ్రామస్తులకు నీటి సరఫరాను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్య తెలిసిన వెంటనే పరిష్కారం చేయిస్తున్నట్లు తెలిపారు.

# భూ రికార్డులపై భరోసా కల్పించేలా సర్వేయర్ లు పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో వేసి, రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రవేశపెట్టామని అన్నారు.భూ భారతి చట్టం నియమ,నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని, దీని కోసం అవసరమైన మేర సర్వేయర్ లు అందుబాటులో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి, అందులో అత్యుత్తమ విధానాన్ని అవలంభించి సర్వేయర్ లను ప్రవేశ పెట్టామని అన్నారు.సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేశామని అన్నారు.రెండవ విడతలో మిగిలిన అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని, నేడు మన ఖమ్మం జిల్లాలో అర్హత సంపాదించిన 47 మంది అభ్యర్థులకు నేడు లైసెన్సులు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు.భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు రోవర్స్ సామాగ్రి పంపిణీ చేస్తున్నామని అన్నారు. నక్షా లేని 5 గ్రామాలలో పైలట్ సర్వే నిర్వహించామని, ఇందులో మన జిల్లాలోని ములుగుమాడు గ్రామం కూడా ఉందని మంత్రి తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలు లేని 413 గ్రామాలలో సర్వే పనులు మొదటి విడత క్రింద చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి లైసెన్స్ సర్వేయర్లు ద్వారా సర్వే చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని మంత్రి తెలిపారు.భూ సర్వేను విడతల వారీగా పూర్తి చేసి భూముల మ్యాప్ తో కలిసి భూ దార్ నెంబర్ లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్ లు నిష్పక్షపాతంగా ఉపయోగపడతారని అన్నారు. ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలో ఫోరెన్సిక్ ఆడిట్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని, ఈ ఫోరెన్సిక్ ఆడిట్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు, పేదలకు ప్రభుత్వానికి చెందాల్సిన ఒక ఇంచు భూమి కూడా అక్రమార్కులకు చెందకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. భూ సమస్యల పరిష్కారం అధికారం కలెక్టర్ కు మాత్రమే పరిమితం చేయకుండా డి సెంట్రలైజ్డ్ ద్వారా చాలా వరకు సమస్యలు నేడు వేగంగా పరిష్కారం అవుతున్నాయి. రికార్డు సమయంలో భూ భారతి చట్టం నియమాలు కూడా రూపొందించారని, సెక్షన్ 9 ప్రకారం సర్వే సమస్యల పరిష్కారం కోసం భూ దార్ జారీ చేయడం, మ్యాప్ రూపకల్పన పొందుపర్చారని, దీని కోసం మండల సర్వేయర్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్ లు పని చేస్తారని అన్నారు.మొదటి విడతగా మన ఖమ్మం జిల్లాకు చెందిన 587 మంది అభ్యర్థులు శిక్షణ ఇవ్వగా ఉత్తీర్ణత సాధించిన 300 మంది సర్వేయర్ లకు లైసెన్సులు అందజేసి మండలాల వారీగా కేటాయింపులు చేశామని, రెండవ విడత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మరో 47 మంది సర్వేయర్ లకు లైసెన్సు అందజేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు క్రింద నక్షా లేని ములుగు మాడు గ్రామాలలో ఆధునిక సర్వే సామాగ్రి వినియోగిస్తూ సర్వే నిర్వహించామని అన్నారు.అనంతరం 21 మండలాల సర్వేయర్లకు ల్యాప్ టాప్ లు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి రాజేందర్, ఆర్టీఐ మెంబర్ వెంకన్న, వివి పాలెం సర్పంచ్ కాపా ఆదినారాయణ, తహసీల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాయల



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో, ఇటీవల మృతి చెందిన పలు పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల గెల్లా రామారావు, శ్రీనివాసరావు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేశారు... అదేవిధంగా ఇటీవల అనారోగ్యం కారణంగా నేలకొండపల్లి మండల ఏఎంసీ డైరెక్టర్, భూక్య సిత్యా నాయక్ మాతృమూర్తి, భూక్య వాలికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ..వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ధీరావత్ అశోకా రాణి, (రాధాకృష్ణమూర్తి) ఉప సర్పంచ్ దినావత్ నాగరాజు, పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జర్రిపోతుల అంజలి, భూక్య గోబ్రియా నాయక్, పాల్గొన్నారు.



# రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ప్రశంసలు పొందిన కాంప్లెక్స్ హెచెం. శైలకుమారి

**సత్తుపల్లి జనవరి25(ప్రజా జ్యోతి)** ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)అంశంపై శనివారం హైదరాబాదులో టీశాట్ చానల్ లో చర్చలో పాల్గొన్న సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శైలకుమారి,విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ల ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఇరువురు అధికారులతో పాటు ప్యానెల్ చర్చలో ఖమ్మం జిల్లా నుండి ఏకైక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా శైలకుమారి పాల్గొన్నారు. క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తున్నప్పుడు ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎదురౌతున్న అనుభవాలను సోదాహరణంగా విశ్లేషణ చేస్తూ అధికారులకు వివరించారు. విద్యార్థులకు కలుగుతున్న ప్రయోజనాలు,సమస్యలను వివరిస్తూ వాటికి పరిష్కారాలను కూడా చర్చలో పాల్గొన్న శైలకుమారి వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పందిస్తూ క్షేత్ర స్థాయిలో పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మమేకమైనప్పుడే సత్ఫలితాలను విద్యారంగంలో పొందగలమని శైలకుమారిని ప్రశంసించారు.శాలువా జ్ఞాపికలతో అభినందించారు. ఖమ్మం జిల్లా నుండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయినిగా చర్చలో పాల్గొని అనేక అంశాలను రాష్ట్ర విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన శైలకుమారిని సత్తుపల్లి ఎంఈఓ ఎన్.రాజేశ్వరరావు, మండల పరిధిలో గల కాంప్లెక్స్ హెచెంలు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శైలకుమారి కి అభినందనలు తెలిపారు.









# కొండపల్లి దాతృత్వం జువ్వాజి పావని జీవితానికి బంగారు బాట

- ట్రిపుల్ ఐటి విద్యార్థికి చేయూతనిచ్చిన రమేష్ రెడ్డి, సుస్మిత
- సెంట్రల్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా ఉద్యోగం... జువ్వాజి పావని







**సత్తుపల్లి జనవరి25(ప్రజా జ్యోతి)** నేటి సమాజంలో దేవుడు ఉన్నాడా.. లేడా అనే సందిగ్ధంలో చాలామంది అపోహల్లో ఉంటారు,కానీ ఖచ్చితంగా దేవుడు ఉన్నాడు, సహాయ సహకారాలు ఏదో ఒక రూపంలో చూపిస్తాడు అనే మాట అనటానికి నిదర్శనంగా దేవుని రూపంలో ప్రత్యక్షమైన కొండపల్లి రమేష్ రెడ్డి, సుస్మిత దంపతుల సహాయ సహకారాలే ఈరోజు జువాజి పావని అనే విద్యార్థికి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసింది. మండల పరిధిలోని రేగల్లపాడు గ్రామానికి చెందిన గిరిజన నిరుపేద కుటుంబం తల్లి తిరుపతమ్మ,తండ్రి వెంకటేశ్వరరావు నిరుపేద కూలి చేసుకునే కుటుంబం. తండ్రికి పక్షవాతంతో ఇబ్బంది పడుతూ ఉండేవారు,పావని ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిబుల్ ఐటీ చెన్నైలో సీటు సంపాదించడంతో చార్జీలకు కూడా స్తోమత లేకుండా ఉండటంతో దేవుని రూపంలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన తాటి వెంగళరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, నాగార్జున వెంకటాచారి వారి పరిస్థితిని సత్తుపల్లి పట్టణంలోని కొండపల్లి రమేష్ రెడ్డి సుస్మిత దంపతుల దృష్టికి తీసుకెళ్లారు. వారు సానుకూలంగా స్పందించి విద్యార్థి చదువుకు ఎంత ఖర్చు అవుతుందో మొత్తం మేమే పెట్టి చదివిస్తాము అని హామీ ఇచ్చి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి,ట్రిపుల్ ఐటి పూర్తయ్యేంతవరకు వారు కొండంత అండగా ఉన్నారు. చదువు పూర్తయిన తర్వాత సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగం కోసం పరీక్ష రాయిగా సెంట్రల్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగానికి అర్హత సాధించింది. తొలి ప్రయత్నం లోనే ఉద్యోగం సాధించడం తో చెప్పలేనంత ఆనందంతో కొండపల్లి దంపతులను ఘనంగా సత్కరించినారు. వారి ఆశీర్వాదం తీసుకొని ఆనందంలో జువ్వాజీ కుటుంబం ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చేయూతగా ఇచ్చిన ఆర్థిక సహాయం,ఒక విద్యార్థి భవిష్యత్తు బంగారం గా మారడంతో రేగళ్లపాడు గ్రామస్తులంతా పావనీకి అభినందనలు తెలియజేశారు. దేవుడు కచ్చితంగా ఉన్నాడు,ఏదో ఒక రూపంలో సహాయ సహకారాలు అందిస్తాడు అనే మాటకు నిదర్శనంగా, నిరుపేద కుటుంబానికి అండగా కొండపల్లి దాతృత్వం, ఒక విద్యార్థి జీవితానికి జీవితాంతం గొప్ప విషయమని పలువురు ఆ దంపతులను కొనియాడుచున్నారు.

## గణతంత్ర దినోత్సవం ఘనమైనది - డాక్టర్ కొండలరావు



**ఖమ్మం మధిర: జనవరి 25 ప్రజా జ్యోతి** గణతంత్ర దినోత్సవం ఘనమైనదని, రాజ్యాంగం ద్వారా భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లిందని, రిటైర్డ్ డి ఎం హెచ్ ఓ, డాక్టర్ ఆదిమల్లు కొండలరావు అన్నారు. ఆదివారం అయిన ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ, ఎందరో త్యాగదనుల ఫలితంగా దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. సుమారు మూడు సంవత్సరాలు శ్రమించి రచించిన రాజ్యాంగం దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు. ప్రజల అభీష్టం మేరకు పరిపాలించే హక్కులను రూపొందించారని తెలిపారు. గణతంత్రం అంటే ప్రజలు పాలించే దేశమని అర్థం అన్నారు. మానవ హక్కులతో పాటు చరాచర జీవరాశుల హక్కులను కూడా కాపాడే విధంగా రాజ్యాంగంలో సూత్రీకరించారని తెలిపారు. మహోన్నత మేధాసంపతి కలిగిన అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమూల్యమైందని అన్నారు ప్రజలందరూ రాజ్యాంగబద్ధంగా సుఖంగా జీవించాలని డాక్టర్ కొండలరావు ఆకాంక్షించారు. ఆయన మధిర, బనిగళ్లపాడు ఆసుపత్రులలో డాక్టర్ గా పని చేశారు. అనంతరం ఖమ్మం, నల్లగొండ జిల్లాల డిఎంహెచ్ ఓ గా పనిచేసి నల్లగొండలో రిటైర్ అయ్యారు. మధిరలో ఆసుపత్రి నిర్మించి, వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాముల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...ఓటు యొక్క విశిష్టత ను వివరించారు. ఓటు వజ్రాయుధం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నరసింహారావు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, రవి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులుగా పోటీ చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి మీ మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ల గా పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి నుండి అనగా సోమవారం నుండి నాయకులు కార్యకర్తలు మీ మీ శాసనసభ సభ్యులకు,మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు,జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో తమ దరఖాస్తులను అందించవచ్చని తెలియజేశారు. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేదని ఆసక్తి కలిగిన నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా,శాస్త్రీయబద్ధంగా ఉంటుందని తెలిపారు. ఏమైనా సలహాలు సందేహాలు ఉంటే పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 ఫెడరేషన్ నగర అధ్యక్షుడిని పరామర్శించిన జిల్లా నాయకత్వం



**నేలకొండపల్లి ప్రజా జ్యోతి** విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన ఖమ్మం పట్టణ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ –2843) పట్టణ అధ్యక్షుడు గంటెల కుమార్ ను టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా బృందం కలిసి పరామర్శించింది.నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో నివాసానికి చేరుకునే సమయంలో రహదారి మరమ్మతుల కారణంగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో ఆయనకు ప్రమాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా బృందం గంటెల కుమార్ నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంది.ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్ చక్రవర్తి, నానబాల రామకృష్ణలు మాట్లాడుతూ యూనియన్ లోని ప్రతి సభ్యుడికి ఎలాంటి ప్రమాదం లేదా అనుకోని పరిస్థితి ఎదురైనా టీడబ్ల్యూజేఎఫ్ ప్రత్యక్షంగా,పరోక్షంగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్,టీబిజెఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా,కందరబోయిన నాగకృష్ణ, షేక్ సొందుమియా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి శిక్షణ



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండలంలోని స్వయం సహాయక సంఘాల బలోపేతానికి శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం మహిళా మండల భవనం వద్ద మదర్ థెరిసా మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ శిక్షణ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా నుంచి సీనియర్ కమ్యూనిటీ బేసిక్ రిసోర్స్ పర్సన్ (సిఆర్పి) లు ఉమా, దీవెనా పాల్గొని శిక్షణ ఇవ్వడం జరిగింది.స్వయం సహాయక సంఘాల్లో ప్రతి నెలా పొదుపులు అప్పులు బ్యాంకు రుణాలు శ్రీనిధి అప్పులు తీసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోవాలని అంశాలపై సుదీర్ఘంగా చెప్పడం జరిగింది. గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాల్లో కట్టుబాట్లపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామ సంఘాల్లో పాలకవర్గ సభ్యుల విధులు బాధ్యతలపై వివరించడం జరిగింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో గ్రామాల్లోని మహిళలందరినీ సంఘాలలో చేర్పించాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల నుంచి అధ్యక్షులు పాల్గొని శిక్షణ కార్యక్రమాని విజయవంతం చేశారు.అనంతరం ఏపిఎం సురేందర్ బాబు మాట్లాడారు... మహిళా సంఘాల సభ్యులందరూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి పథంలో ముందుండాలని మహిళలను కోరారు ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు సంధ్య, కార్యదర్శి కరుణా, కోశాధికారి కవితా సిసి లు పెరుగు మల్లయ్య, వేంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, మండల మహిళా సమాఖ్య సభ్యులు మల్లెబోయిన పుష్ప, కట్టెకొల లావణ్య, మార్తి శ్రీలక్ష్మి, కవిత, పురంధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రామదాసు జయంతి ఉత్సవాలు



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి:** పరమభక్తుడు...కంచర్ల గోపన్న (భక్తరామదాసు) జయంతి ఉత్సవాలు ఆదివారం తో ముగిశాయి. వాగ్గేయకారుడు భక్త రామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లిలో ఆయన ధ్యాన మందిరంలో ప్రతీ ఏటా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు. భాషా సాంస్కృతిక శాఖ, ఖమ్మం జిల్లా★ అధికార యంత్రాంగం, భద్రాచలం దేవస్థానం, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది 23, 24, 25 తేదీలలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. కానీ ఉత్సవాల పట్ల ఇటు భద్రాచలం దేవస్థానం కానీ, అటు జిల్లా అధికారులు కానీ పట్టించుకోలేదని విమర్శలు వినవస్తున్నాయి. ముగింపు సందర్భంగా ఖమ్మం, కరీంనగర్, హైద్రాబాద్, నేలకొండపల్లి . తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు. మొత్తం మీద మూడు రోజుల పాటు జయంతి ఉత్సవాలను మమ అనిపించారని భక్తులు భగ్గుమంటున్నారు.